RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 122 | ఏప్రిల్ 5, 2025 | వెల : రూ.3-00



**సుహాసినికే టీడీపీ పగ్గాలు**

2లో..

# కస్టమర్ల ధర్మాగ్రహం!



- ఎస్‌బీఐ బ్యాంకుకు తాళం వేసిన ఖాతాదారులు
- తాకట్టు పెట్టిన బంగారం గతేడాది చోరీ
- సుమారు 16 కిలోల గోల్డ్ రాబరీ చేసిన దుండగులు
- వాటి విలువ దాదాపు రూ.14.82 కోట్లు ఉంటుందని అంచనా
- గత నెల 5న వస్తే ఏప్రిల్ 4న రమ్మన్నారు.. ఇప్పుడు 7న అంటున్నారు..
- 6 నెలలవుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన..
- న్యాయం చేయాలని బాధితుల నిరసన



**వేద న్యూస్, వరంగల్ జిల్లా/రాయపర్తి :**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకుకు శుక్రవారం పలువురు కస్టమర్లు తాళం వేసి నిరసన తెలిపారు. కాగా, ఖాతాదారులది ధర్మాగ్రహమేనని, వారికి న్యాయం చేయడంలో ఎస్‌బీఐ అధికారులు విఫలమవుతున్నారంటూ పలువురు పేర్కొంటున్నారు. వివరాల్లోకెళితే.. గతేడాది నవంబరు 19 మంగళవారం తెల్లవారుజామున రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో భారీ దోపిడీ జరిగింది. భవనం కిటికీని తొలగించి లోపలికి వెళ్లిన దుండగులు బ్యాంకులోని 3 లాకర్లలో ఒకదానిని గ్యాస్ కట్టర్‌తో పగులగొట్టి.. దోపిడీకి పాల్పడ్డారు. బ్యాంకులోని అలారం సిస్టంను ధ్వంసం చేశారు. సీసీ కెమెరా ఫుటేజీకి సంబంధించిన డీవీఆర్‌ను కూడా అపహరించారు. లాకర్లోని 497 మందికి చెందిన సుమారు 16 కిలోలకు పైగా బంగారాన్ని చోరీ చేశారు. దీని విలువ సుమారు రూ.14.82 కోట్లు ఉంటుందని బ్యాంకు అధికారులు అంచనా వేశారు. దోపిడీకి గురైన ఆ ఎస్‌బీఐ బ్యాంకు రాయపర్తి పోలీసు స్టేషన్‌కు 500 మీటర్ల దూరంలో ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా కొందరు ఖాతాదారులు మాట్లాడుతూ..చోరీకి గురైన తమ బంగారాన్ని తిరిగి ఇవ్వాలని మొరపెట్టుకుంటూ వస్తున్నామని, బ్యాంకు అధికారులు మాత్రం వాయిదా వేసుకుంటూ

మిగతా 4వ పేజీలో..

### మా బంగారం మాకు ఇవ్వండి

బాధితులు బ్యాంకు అధికారులు, పోలీసులు నచ్చచెప్పేందుకు ప్రయత్నం చేసినా ఖాతాదారులు వినకుండా బ్యాంకు ముందే బైఠాయించారు. తమ బంగారం తిరిగి ఇచ్చేంత వరకు అక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని అక్కడే వారు కూర్చున్నారు. మధ్యాహ్నం 1 గంటల నుంచి బ్యాంకింగ్ టైమింగ్స్ సాయంత్రం 4 గంటల వరకు బైఠాయించి అనంతరం ఆందోళన విరమించారు. తిరిగి మళ్లీ సోమవారం బ్యాంకుకు తాళం వేసి ఆందోళన చేపడుతామని.. తమ బంగారం ఇచ్చేంతవరకు బ్యాంకు కార్యకలాపాలు జరగకుండా తాళం వేసి అడ్డుకుంటామని ఖాతాదారులు తేల్చిచెప్పారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**వేద న్యూస్, డెస్క్:**

వక్ఫ్ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. బిల్లుకు అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు వచ్చాయి. కాగా ఈ నెల 2న ఈ బిల్లు లోక్సభలో కూడా ఆమోదం పొందిన విషయం తెలిసిందే. సుదీర్ఘ చర్చ అనంతరం రాజ్యసభలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. సదుద్దేశంతోనే వక్ఫ్ బిల్లును తెచ్చినట్టు కేంద్ర మంత్రులు చెప్పగా, బీజేపీ వివాదానికి బీజాలు నాటుతోందని విపక్షాలు ధ్వజమెత్తాయి.



## కేంద్ర ప్రభుత్వానికి ఉపాధి కూలీల గోడు పట్టదా..!

**వేద న్యూస్, హన్మకొండ :**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మొదటినుండి వ్యవసాయ కార్మికుల, ఉపాధి కూలీల గోడును పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలనే కొనసాగిస్తున్నదన్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్లో గ్రామీణ ఉపాధి నిధులలో కోత పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వ బడా పెట్టుబడి దారి కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాల వలన నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ఏమీ కొనలేని తినలేని పరిస్థితిలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కనీస కూలి రేటు 700 రూపాయలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుంటే గత సంవత్సరం 300 రూపాయలు ఉన్న కూలీని నామమాత్రంగా కేవలం ఏడు రూపాయలు పెంచి 307గా నిర్ణయించి ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలు పరుస్తామని ప్రకటించి చేతులు దులుపుకోవడం కూలీలను దగా చేయడమేనన్నారు. ప్రకటించిన రేట్లు కూడా అమలు జరిపేందుకు చర్యలు చేపట్టడం లేదని క్షేత్రస్థాయిలో రూ.150 నుండి 200 కూడా కూలి రావడం లేదని కూలీ డబ్బులు నెల నుండి రెండు నెలల వరకు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలీడబ్బులతో కుటుంబాలను పోషించలేకపడు తున్న బాధలు వర్ణనాతీతమన్నారు. మండు టెండలలో కూలీలు పనిచేస్తున్న అధికారులు కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం కూలీ రేట్లుపెంచి వారానికి ఒకసారి వేత నాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



## బాధితులకు ఉద్యోగ నియామక పత్రాలు

- ఆనందంతో భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేద న్యూస్, హైదరాబాద్/మిర్యాలగూడప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వీర్లపాలెం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నందు ఇల్లు కోల్పోయిన బాధితులకు శుక్రవారం నాడు ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. హైదరాబాద్ లోని ప్రగతి భవన్ నందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఎమ్మెల్సీశంకర్ నాయక్ మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్ల కోల్పోయిన ఆర్ అండ్ ఆర్ బాధితులకు 112 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తనకి తోడుగా ఉండి గెలిపించుకున్న గిరిజన సోదరులకు, తాను గెలిస్తే వారికి న్యాయం జరుగుతుందని నమ్మిన బాధితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం చాలా గర్వంగా ఉందని అని భావోద్వేగానికి గురయ్యారు. గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం కోసం నిత్యం కృషి చేశామని వెంటనే స్పందించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంత తక్కువ సమయంలో బాధితులకు న్యాయం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే ల్యాండ్ లూజర్స్‌కి కూడా త్వరలోనే ఉద్యోగ నియామకాలు కల్పించాలని అదేవిధంగా ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూములు కోల్పోయిన బాధితులకు ఉద్యోగాలు లేక సి ఎల్ గా తీసుకోవాలని కోరారు. దామరచర్ల మండలంలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని వారికి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా అక్రమ వెంచర్లు..!

- అక్రమ లేఅవుట్ లో హద్దురాళ్ల తొలగించిన అధికారులు
- అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తే శిక్షలు తప్పవు
- దామరచర్ల తహసిల్దార్ బి.జవహర్

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం దామచర్ల మండలంలో రోజు రోజుకి భూమి విలువ పెరుగుతోంది. మండల పరిధిలో నూతనంగా యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మితమవుతున్నందున భూమి విలువ అమాంతం పెరిగిపోయింది. దాంతో కొందరు రియాల్టర్లు రైతుల దగ్గర నుంచి భూములను కొనుగోలు చేసి ప్లాట్లు చేసి అమ్ముతూ ఉన్నారు. ఇదే అదనుగా కొంతమంది అసైన్డ్ భూములను కూడా గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా వెంచర్లను చేస్తున్నారని సమాచారం. అమాయక ప్రజలు అసైన్డ్ భూములను కొనీ ఆ భూములు రిజిస్టర్ కాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి అసైన్డ్ భూమిని వెంచర్ గా చేసిన పరిస్థితి మండల కేంద్రంలో నెలకొంది. ఇది తెలిసిన దామరచర్ల తాసిల్దార్ మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనుమతులు లేని లే -



అవుట్ హద్దురాళ్లను చేరిపివేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్తే దామరచర్ల గ్రామ పంచాయతీ పరిధి లోని సర్వే. నంబర్ 735 అసైన్డ్ భూమి నందు అక్రమంగా వెంచర్ వెలిసింది. ఈ విషయం తెలిసిన దామరచర్ల తాహసిల్దార్ మరియు వారి సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వెంచర్ లో అక్రమంగా పాతిన హద్దు రాళ్లను తొలగించి ట్రాక్టర్ లో తరలించడం జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల తాసిల్దార్ బి.జవహర్, పంచాయతీ సెక్రెటరీ కత్తి వాసుదేవ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఎటువంటి లావాదేవీలు జరిపినా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి అని అన్నారు. ఎవరు కూడా ఇలాంటి భూమి ని కొనుగోలు చేయరాదు, అమ్మడం చేయరాదన్నారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఈ అక్రమ వెంచర్ పై పంచాయతీ సెక్రెటరీ వివరణ కోరగా గ్రామపంచాయతీలో సదరు పొలం అసైన్డ్ భూమి పరిధిలో ఉంది. ఎవరు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ఇలాంటి వాటిలలో ఎవరు భూమిని కొనుగోలు చేయవద్దని పంచాయతీ సెక్రెటరీ కత్తి వాసుదేవ రెడ్డి తెలిపారు.**


## హిందూ విజయ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, కాజీపేట :**

శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో మన ఓరుగల్లులో శ్రీరామనవమి రోజున సాయంత్రం 4 గంటలకు హిందూ విజయ యాత్ర (బైక్ రైలీ) నిర్వహించడం జరుగుతుందని హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కాజీపేట మీడియా పాయింట్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ యాత్ర కాజీపేటలోని కడిపికొండ బ్రిడ్జి వద్ద ప్రారంభమై సుబేదారి హనుమకొండ చౌరస్తా మీదుగా పోచం మైదాన్ మీదుగా




దుర్గేశ్వరాలయంలో పూర్తవుతుందని తెలిపారు. శ్రీరాముడి 12 ఫీట్ విగ్రహంతో భారీ శోభయాత్ర ఉంటుందన్నారు. వరంగల్ ట్రైసిటీస్ లోని రామభక్తులు, హిందూ భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు, హనుమాన్ భక్తులు వేలాదిగా తరలి వచ్చి హిందూ విజయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా యాత్రకి సంబంధించినటువంటి కరపత్రాలు, వాల్ పోస్టర్స్‌ను సాయి శర్మ అయ్యగార్లచే వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాయి శర్మ అయ్యగారు మాట్లాడుతూ ఇట్లాంటి శోభయాత్రలు హిందువులలో చైతన్యం ఐక్యతను నింపడానికి ప్రయత్నిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నార్లగిరి రామలింగం, కాయిత రాజు కుమార్, రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, హిందూ సేవా సమితి సభ్యులు వెంకట్ రెడ్డి, గోగికర్ క్రాంతి, రానా యాదవ్, నవీన్ వసంత్, గడ్డం భరత్, నిఖిల్, రవి, నవీన్, సురేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



**ఆర్థిక వనరుగా మారిన ఇప్ప పువ్వు**

మన్ కీ బాత్‌లో నరేంద్ర మోడీ ప్రస్తావన

వివరాలు 2లో..

## టీడీపీ నేత టీడీ జనార్ధన్ జన్మదిన వేడుకలు

కాకినాడ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ టీడీ. జనార్ధన్ జన్మదిన వేడుకలు కాకినాడ లో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం బాటసారులకు చెరుకు రసం చలివేంద్రం ఏర్పరిచి,పేద మహిళలకు వస్త్రాలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, సిటీ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఫణింద్ర, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## ప్రవీణ్ పగడాల మృతిని రాజకీయం చేయొద్దు

కాకినాడ : మత ప్రబోధకులు పాస్టర్ ప్రవీణ్ మృతిని రాజకీయం చేయొద్దని త్వరలో అన్ని వాస్తవాలు వెల్లడవుతాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మహాసేన రాజేష్ పేర్కొన్నారు.. కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ ఆంధ్రా తెలంగాణలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి మిస్టరీగా మారిందన్నారు.ప్రవీణ్ మృతి ప్రమాదవశాత్తు జరిగిందని అనిపిస్తుందని ఇదే అవకాశంగా కొందరు రాజకీయ పార్టీల నేతలు రాజకీయ కోణంగా చేస్తున్నారని ఆరోపించారు.ప్రవీణ్ పగడాల మృతి పై మాజీ ఎంపీ హర్షకుమార్, జూపూడి ప్రభాకర్, కే.ఎ పాల్ రాజకీయం చేయాలని చూస్తున్నారని క్రైస్తవ సంఘాలను పక్క దోవ పటిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎటువంటి అనుమానాస్పద గాయాలు ఏమి లేవని డాక్టర్లు పోస్టుమార్టం నివేదికలో చెప్పడం జరిగిందన్నారు.దయచేసి ప్రతిఒక్కరూ సంయమనం పాటించి పూర్తి స్థాయిలో పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారని,త్వరలో దర్యాప్తు నివేదికలు వస్తాయని తెలిపారు.

## భద్రాచలానికి పాదయాత్ర

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం నుంచి శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచలంకు భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. శ్రీరామ నవమికి గోటి తలంబ్రాలను స్వామి వారికి సమర్పించేందుకు గత 24 సంవత్సరాలుగా శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రి రాముల వారి క్షేత్రానికి చేరుకుంటున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఈ మహా పాదయాత్రను పట్టణంలోని బుట్టాయిగూడెం రోడ్ లో ఉన్న కోదండ రామాలయం వద్ద తవన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ప్రముఖ వ్యాపారవేత్త చామర్తి శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా శ్రీరామ నవమికి గోటితో వలచిన తలంబ్రాలను తీసుకుని పాదయాత్రగా భద్రాచలం వెళ్లడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను, పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు అభినందిస్తున్నామన్నారు. హిందువులపై దాడులను అరికట్టేందుకు హిందువులంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ప్రతినిధి ముల్లపూడి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా ఈ పాదయాత్ర నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎన్ ధనకుమారుతో పాటుగా పలువురు ప్రముఖులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## రెండు రైళ్లలో దోపిడీ దొంగల ముఠా బీభత్సం

నెల్లూరు : నెల్లూరు జిల్లాలో పట్టాలపై సాంకేతిక సమస్యను సృష్టించిన దొంగల ముఠా రెండు రైళ్ళను ఆపి దోపిడీ చేసి నానా బీభత్సం సృష్టించారు... నెల్లూరు జిల్లాలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు,అల్లూరు రోడ్డు పడుగు పాడు రైల్వే స్టేషన్ల మధ్య దొంగలు రెండు రైళ్లు ఆపి దోపిడీకి పాల్పడ్డారు,పట్టాలపై సాంకేతిక సమస్య సృష్టించి బెంగళూరు ఎక్స్ప్రెస్,చండీగఢ్ ఎక్స్ప్రెస్ ను ఆపారు అనంతరం భోగిల్లోకి ప్రవేశించి మహిళల మెడలోని బంగారం గొలుసులు, బ్యాగులను దోచుకెళ్లారు అలా దాదాపు 30 నిమిషాల పాటు రెండు రైళ్లలో దొంగలు ముఠా బీభత్సం సృష్టించారు



## నీటిని వృథా చేయకూడదు..

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

సువెన్ ఫార్మా వారి సహకారంతో 5వ వార్డు, వస్రాంతండ నందు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈడిఈ సత్య రావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కంపెనీ వారు తండావాసులకు నీటి సమస్యలు రాకుండా నూతన పైపులైన్ ఏర్పాటు చేయించడం అభినందనీయమని కొనియాడారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగ పరుచుకోవాలని తెలిపినారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ మంచినీరు, విద్యా ఆరోగ్యం అభివృద్ధి విషయాల్లో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని చెప్పారు. మున్సిపల్ ప్రధాన అధికారి ప్రసాద్, హెచ్ ఆర్ వెంకటరమణ, సైదులు, జీవన్, బానోతు కృష్ణ, మరియు తండా పెద్దలు ధరావత్ సైదా నాయక్, చక్రు నాయక్, శివరాం, సేవ్యా నాయక్ , తారాసింగ్,రమేష్,అశోక్, నగేష్, తరుణ్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పుల్ల కొంరయ్య

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, మండల అధ్యక్షులు పుల్ల హేమంత్ ల అధ్యక్షతన శుక్రవారం రోజున జరిగిన ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా పుల్ల కొంరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ పి ఈ టి, మాజీ ఎంపీటీసీ అయిన మాట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ అశోక్, ఉపాధ్యక్షులుగా శనిగరపు వంశీ, మాట్ల రాజు, దేవరాజు కుమార్, పుల్ల రామస్వామి, కార్యదర్శిగా ఇసంపల్లి ప్రేమ్ సాగర్, ప్రచార కార్యదర్శిగా పుల్ల శ్రీకాంత్, కోశాధికారిగా పుల్ల ఐలయ్య, గౌరవ సలహాదారులుగా పుల్ల శ్రీనివాస్, పుల్ల శంకర్, శనిగరపు జనార్ధన్,పుల్ల శోభన్ బాబు, కార్యవర్గ సభ్యులుగా పుల్ల కుమారస్వామి, జన్ను రమేష్, పుల్ల పున్నం చందర్, శనిగరపు రమేష్, మాట్ల శ్రీధర్, శనిగరపు భాస్కర్, పుల్ల వివేక్, ఆకినపల్లి సన్నీ, పుల్ల సుజిత్, గిన్నారపు సుధీర్, కొయ్యడ గణేష్, మాట్ల సాయి తేజ, పుల్ల సందీప్ లను ఎన్నుకున్నారు.

# తీవ్రరూపం దాలుస్తున్న హెచ్‌సీయూ భూముల వివాదం




హైదరాబాద్ : సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయ్యి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# నీటి కొరత షూరూ..



హైదరబాద్ : హైదరబాద్ నగరంలో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ.. దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో.. కేవలం 27 చదరపు కిలోమీటర్లలోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని.. మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు నిర్ధారించారుపరిణామం.. నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా.. ఎఐఇం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు.గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్ప టికీ.. అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుం డానే.. మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల.. నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో.. నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి.ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో.. జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని అగ్రనగరాలు.. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి.పలు అపార్ట్మెంట్లలో బోర్లుపని చేయక..వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి.. పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. జల వనరులను సురక్షితంగా కాపాడుకోవడం.. వాటి వినియోగాన్ని సక్రమంగా నిర్వహించడం.. తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను నివారించడానికి ప్రజలు, అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం



మేడ్చల్ మల్కాజిగిరి : ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్ ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్బంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి కృష్ణారావు గారి రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టి తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని.బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారు అని వారు దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలి అని ఉద్దేశం తో ఈ సన్న బియ్యం పథకం ప్రారంభించారు అని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడనీ రాష్ట్రంలో మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు 1983లో ఎన్.టి. రామారావు గారు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించినకిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం, రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించింది అన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేవట్టని వని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నర్సింహా చారి, ఎండీ నయీమ్, మైసయ్య యాదవ్, శేషపాల్ సింగ్, బాణాల వెంకటేష్, కక్రేమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

**- ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు..**

**- అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదు..**

**- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉంది..**

గణపురం మండలం: రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలోజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి గారు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

**- దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటగా శ్రీకారం**

**- సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం**

**- ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ**

**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

వనపర్తి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, వనపర్తి, మండల కేంద్రాలలోని రేషన్ దుకాణాలలో ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు ధరలకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు.గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని,అక్రమ రవాణా జరిగేదని నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జిల్లాఆదనపు కలెక్టర్ఆర్డీఓ ఆయామండలాల ఎమ్మార్వోలు రేషన్ డీలర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి

మహబూబ్‌నగర్ : యువత క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌లకు దూరంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్, ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడొద్దన్నారు. తక్కువ సమయంలో అధికంగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌కు యువత బానిసలు అవుతున్నారని చెప్పారు. అప్పులు చేసి, ఆర్థికంగా నష్టపోవడంతో మానసిక ఒత్తిడికి గురై తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఫ్లేకార్డ్స్, ఇతర గేమింగ్ యాప్స్‌పై తెలంగాణ పోలీసశాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసిందని, ఆధునిక సాంకేతికత సాయంతో ఇలాంటి అక్రమ కార్యక్రమాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు, ప్రవర్తనపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఆన్‌లైన్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని కోరారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్‌లపై పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## రూ.600 కోట్లతో గంధమల్ల పూర్తి చేస్తాం

యాదగిరిగుట్ట : రూ.600కోట్లతో గంధమల్ల రిజర్వాయర్‌ను నెల రోజుల్లో పూర్తిచేసి, లక్షన్నర ఎకరాలకు సాగునీరందిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. యాదగిరిగుట్టలో సన్నబియ్యం పంపిణీలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆలేరు ఎడారిగా మారిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కలిసి ప్రజాశ్రేయస్సుకు కృషి చేస్తున్నారని, 15 నెలల్లోనే 20లక్షల రేషన్‌కార్డులు ఇచ్చామని, దేశంలో సన్నబియ్యం ఇప్పటివరకు ఏ రాష్ట్రం ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రమే ఆదర్శమన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసంతో రూ. 5లక్షల వరకు సబ్సిడీతో బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తామని, వాటిని వినియోగించుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్నారు. రాష్ట్రంలో 84 శాతం మందికి సన్నబియ్యం అందించనున్నామని ప్రభుత్వ విప్ బీర్ల అయిల య్య అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యా రంటీలను అంచలవారీగా అమలు చేస్తున్నామన్నారు. ఈ నెల 11న ఆలేరు బీసీ డిక్లరేషన్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని పెద్దఎత్తున మహిళలు, అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమమన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ సన్నబియ్యం అందుకోబోతున్న ప్రతీ పేద కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపా రు. ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అం దజేస్తామన్నారు. అనంతరం నియోజకవర్గంలో ప్రతిమండలానికి నలుగురి చొప్పున సన్నబి య్యం అందజేశారు. మహిళ సంఘాలకు రూ. 23కోట్ల చెక్కును అంజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మ న్ బండ్రు శోభారాణి, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఆలేరు, మోత్కూర్ మార్కెట్ కమిటీల చైర్మన్లు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, నూనెముంతల విజయ, డీఏవో సత్యనారాయణ, డీఆర్‌డీఏ నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ దేశ్యనాయక్, నాయకులు నీలం పద్మ, నీలం వెంకటస్వామి, కానుగు బాలరాజ్‌గౌడ్, చీర శ్రీశైలం, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, ముక్కెర్ల మల్లేశ్‌యాదవ్, బంగారపు భిక్షపతిగౌడ్, శ్రీనివాసరెడ్డి, శ్రీవల్లి అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదు..

సిరిసిల్ల : ప్రజాపాలన పేరుతో తెలం గాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘాల నాయులతోపాటు పార్టీల నాయకులను ముందుస్తు అరెస్ట్ చేయడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాల్లారపు ప్రశాంత్ అన్నారు. తమ పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవనం కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయోగిస్తుందని తక్షణమే అరెస్ట్ చేసి నాయకులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల డిమాండ్ చేశారు. సిరిసిల్లలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఉస్మానియ యూనివర్సీటీకి సంబం ధించిన 400 ఎకరాల భూములను వేలంగా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారని ఈ క్రమంలో హెచ్‌సీయూ భూములను అమ్ముకునేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్‌లు, జేసీబీలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందన్నాను.



## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతం

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

మెట్‌పల్లి పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ షాఖీర్ సిద్ధికి పాల్గొని గర్భిణీలకు ఫలహారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, టీచర్ గంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో శ్రీరామ నవమి ఏర్పాట్లు

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం జరగనున్న శ్రీ రామనవమి పండుగ పురస్కరించుకొని, శుక్రవారం ఎస్సారెస్పీ క్యాంప్‌లో గల శ్రీ కోదండ రామాలయం లోపల బయట పరిసరాల్లో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. పట్టణంలో గల మిగతా ఆలయాల్లోనూ పారిశుద్ధ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జైబాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమం

**వేద న్యూస్, ఎల్కతుర్తి :**

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి గుంటూరుపల్లి మరియు ఆరెపల్లి గ్రామాలలో జైబాపు..జై భీమ్..జై సంవిధాన్..కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ నాయకులకు మాటూరి రమేష్ విశ్వబ్రాహ్మణ సంఘం విశ్వకర్మ కాంగ్రెస్ నాయకులు మాటూరు రమేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలతో ముందుకు దూసుకు వెళ్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరి సుదర్శన్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుకిన సంతాజి, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి,జైబాపు..జై భీమ్..జై సంవిధాన్ ఇంచార్జ కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పేదలకు వరం

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం కాల్వపల్లి గ్రామ పంచాయతీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు గ్రామ అధ్యక్షుడు జంగిలి లింగయ్య శిరీషలా సాలయ్యలో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కూడా బడుగు బలహీనవర్గాలకు పెద్ద పీట వేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరెపల్లి రామకృష్ణ రావు,బదవత్ ప్రతాప్ సింగ్,దామా సైదులు, దిరవాత్ లింగా నాయక్,ఇస్లావత్ కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కస్టమర్ల ధర్మాగ్రహం!

**మొదటి పేజీ తరువాయి**

వెళ్తున్నారని తెలిపారు. ఇప్పటికే బ్యాంకు ఎదుట పలుమార్లు ఆందోళనలు చేసినా ఫలితం లేదని వాపోయారు. ఓసారి ఆందోళన చేయగా ఏప్రిల్ 4న చెల్లింపులు చేపడతామని ఖాతాదారులకు హామీ ఇచ్చారని, ఈ క్రమంలో ఎంతో సంతోషంతో బాధితులమైన తాము బ్యాంకు వద్దకు వెళ్లగా మళ్లీ సోమవారం రావాలని అధికారులు సూచించారని చెప్పారు. దీంతో ఆగ్రహంతో తాము బ్యాంకుకు తాళం వేసి ఆందోళన చేపట్టినట్టు వెల్లడించారు. తాము బ్యాంకుకు తాళం వేయడంతో అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకున్నారని స్పష్టం చేశారు.

# పుష్కర పనుల్లో నాణ్యత లోపం..!

**వేద న్యూస్, మహాదేవపూర్:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న కాళేశ్వరం సరస్వతి పుష్కర అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేయగా ఈ పనులను కాంట్రాక్ట్ ద్వారా నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జయశంకర్ భూపాలపల్లి పల్లి జిల్లా కాళేశ్వరంలో మే నెలలో జరుగబోయే సరస్వతి పుష్కరలు పనులలో నాణ్యత లోపం కళ్ళకు కట్టినట్టుగానే కనిపిస్తుంది. నాసిరకం పనులు చేపిస్తు కాట్రాకర్ లు పుష్కర నిధులను ఇట్టే కొళ్లగొడుతూ ముందుకు సాగుతున్నారనే చెప్పవచ్చు. కాంట్రాక్టర్ ల నాణ్యత లోపంతో అక్కడక్కడా రోడ్ల నిర్మాణంలో పూర్తిగా పగుళ్ళు దర్శనం ఇస్తున్నాయని చెప్పుకోవచ్చు.



**ఆలయ అభివృద్ధి పనుల్లో కాట్రాక్టర్ల కక్కుర్తి..!**

ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన అభివృద్ధి పనులు చేయటం కాదు కదా ఆ దేవుని నిధులకు సైతం కాట్రకటర్లు కక్కుర్తి పడి సక్రమంగా చేయాల్సిన పనులను వారు అక్రమనలు చేస్తూ అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులకు కక్కుర్తి పడి నాసిరకం పనులు చేపడుతూన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎలాంటి క్యూరింగ్ లేకుండా అలా నిర్మాణ పనులు చేసి నిధులను కాజెసి తమ జేబులు నింపుకుంటూ చేతులు దులుపునయున్నారని వినికిడి. కావున ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సాదించాలని పలువురు సూచిస్తున్నారు.

# కెవైసిల పేరుతో గ్యాస్ ఏజెన్సీల దోపిడీ

- పట్టించుకోని అధికారులు
- టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి

**వేద న్యూస్, జగిత్యాల బ్యూరో :**



జగిత్యాల జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న కొందరు ఏజెన్సీల వారు కెవైసి, ఇతరత్రా కారణాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్యాస్ ఏజెన్సీల వారు కెవైసీ, కొత్త పాస్ బుక్ ల పేరుతో, సిలిండర్లు ఇంటికి సప్లై చేసే రవాణా ఖర్చుల పేరుతో విచ్చల విడిగా దోపిడీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇంటికి గ్యాస్ బుడ్డి సరఫరా చేసినందుకు పట్టణ ప్రాంతాలలో రూ.20 నుండి 30 వరకు, గ్రామీణ ప్రాంతాలలో రూ.50 కి పైగా అధికంగా దోచుకోవడం జరుగుతుందన్నారు. ఇంత దోపిడీ జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వారు ప్రత్యేకంగా పని గట్టుకొని ప్రత్యేక టెలికాలర్స్ ను ఏర్పాటు చేసుకొని ఫోన్ కాల్స్ చేయించి వారి ఏజెన్సీ కార్యాలయాలకే వినియోగదారులను పిలిపించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కెవైసి పేరుతో రూ.150 నుండి 200 వరకు, రబ్బర్ ట్యూబ్ మార్పిడి పేరుతో రూ.500 వరకు, ఇంటికి వచ్చి గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్ చెక్ చేయ కున్నా చేసినట్లు ఆఫీసుల్లోనే ఫామ్స్ నింపుకొని సర్వీస్ చార్జీల పేరుతో మరింత దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కొత్త డొమెస్టిక్ గ్యాస్ కస్టమర్ కార్డుల పేరుతో కూడా అదనంగా రూ.150 నుండి 200 వరకు వినియోగదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తనతో పలువురు బాధితులు వాపోయినట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దోపిడీని అరికట్టాలని, దోపిడీకి గురైన వినియోగదారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో బాధిత ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. వంట గ్యాస్ వినియోగదారులు ఎవరైనా ఇలాంటి దోపిడీకి ఫోన్ కాల్స్ కు గురైతే స్థానిక తహసీల్దార్ లకు, ఆర్డివో లకు, జిల్లా కలెక్టర్ కు లేదా 1906 టోల్ ఫ్రీ, 18002333555 నంబర్ లకు కూడా పిర్యాదు చేయవచ్చునని సూచించారు.

# సామాన్యులపై అధికారుల కక్ష సాధింపు చర్యలు?

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



కాలనీ వాసులను అడ్డు పెట్టుకొని మున్సిపల్ అధికారులు అక్రమంగా తాను నిర్మాణం చేపడుతున్న పిల్లర్లను కూల్చివేశారని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారి మీలా వంశీ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో అకారపు సుదర్శన్ బొమ్మ వద్ద పాత భవనం మార్పులు చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులు కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం వాస్తవ్యుడి నుంచి తాను భవనాన్ని లీజుకు తీసుకున్నానని వాస్తు రీత్యా కొన్ని మార్పులు చేయాల్సి ఉండగా తన పాత స్థలంలోనే మెట్ల కోసం పిల్లర్లు నిర్మించ తలపెట్టానన్నారు. ఇదే విషయాన్ని మున్సిపల్ అధికారులకు విన్నవించానని తాను పనిచేస్తున్నంత కాలం ఇలాంటి అడ్డు చెప్పని మున్సిపల్ అధికారులు ప్రస్తుతం వచ్చి అక్రమమని కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కాలనీకి చెందిన దొంతి రెడ్డి సైదిరెడ్డి అనే వ్యక్తి తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ రహదారికి ఎలాంటి సమస్య లేకున్నా కాలనీ వాసులకు లేని పోనివి చెప్పి ఈ చర్యకు పాల్పడ్డాడని ఆరోపించారు. కడుతున్నంతసేపు మాట్లాడని మున్సిపల్ అధికారులు నిర్మాణం పూర్తయ్య సమయంలో వచ్చి కూల్చివేయడం తో భారీ నష్టం వాటిల్లిందన్నారు. తాను ఎలాంటి స్లాబులు వేయలేదని తన పాత స్థలంలోనే నిర్మాణం చేపట్టానని ఆ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని కూల్చివేతకు వచ్చిన అధికారులను ప్రశ్నిస్తే వారి నుంచి ఎలాంటి సమాధానం లేదన్నారు. పట్టణంలో అనేక భవనాలు అనుమతులకు విరుద్ధంగా అనేక నిర్మాణాలు జరుగుతున్న వాటిపై స్పందించని అధికారులు తన స్థలంలో చేస్తున్న నిర్మాణాన్ని కూల్చివేయడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. భూమి లోపల జరిగే పని అని వెంటనే పూడ్చి వేస్తానని చెప్పినప్పటికీ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉంచి వేయడం అన్యాయమన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుంది

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వేములపల్లి తహసిల్దార్ పుష్పలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆమనగల్లు, లక్ష్మీదేవి గూడెం గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి మంచి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కనీసం మద్దతు ధర ఏ గ్రేడ్ రకం రూ.2320, సాధారణ రకం రూ.2300 లుగా నిర్ణయించిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్,ఆధార్, పాన్ కార్డ్,బ్యాంక్ అకౌంట్,ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

## సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములపల్లి తహసిల్దార్ పుష్పలత కోరారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో రేషన్ దుకాణాలలో స్థానిక నాయకులతో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాదక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వల్లంపట్ల ప్రవీణ్, పిల్లల సందీప్ నాయుడు, కోల మల్లయ్య, వాకిటి బిక్షం, చలి కొలిమిలా బిక్షమాచారి, కోల నరసయ్య,కోల పెద్ద సైదులు, పెరుమాండ్ల నగేష్, వల్లంపట్ల కోటయ్య, వెంకన్న, గంగయ్య, సతీష్, లింగయ్య, నరసయ్య, నరేష్, అశోక్, శీను,అంజయ్య,సైదులు రేషన్ డీలర్లు భారతమ్మ, పద్మ పాల్గొన్నారు.

## సిటీ హైస్కూల్ లో ఘనంగా టాలెంటోత్సవ్

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను,సృజనాత్మకతను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించేందుకే సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను నిర్వహించినట్లు సిటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి,ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్‌ని సన్మానించిన సిబ్బంది

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

మెట్ పల్లి పట్టణంలో 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను వసూలులో 88.83 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,శ్రీదేవి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న మున్సిపల్ కమిషనర్ టి. మోహన్‌ను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ కలెక్షన్ టీం మెంబెర్స్‌ని అభినందిస్తూ పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వలన మన మెట్‌పల్లి మున్సిపాలిటీకి అవార్డు లభించిందన్నారు. అలాగే బిల్ కలెక్టర్లు పన్నులు వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో మన మెట్‌పల్లి మున్సిపాలిటీ ప్రత్యేకత చాటారని సిబ్బందిని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఇలాగే పనిచేసి ముందంజలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బెగ్, ఆర్.ఐలు అక్షయ్, రాజేందర్, జెఏఓ రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, సీనియర్ అసిస్టెంట్‌లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు,ఉత్తమ విద్యా అవకాశాలు పూర్తిగా ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్,బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు.శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపార వేత్తలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది.కాబట్టి పేదల సంక్షేమానికి విద్య, వైద్యంపై పూర్తిగా ప్రభుత్వం భాద్యత వహించాలి అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పన్నులు వసూలు చేస్తున్న నేపథ్యంలో,వారు కొనుగోలు చేసే వస్తువులపై పన్ను మినహాయింపును ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పున్న రాములు,నిగడాల లింగయ్య,తిరందాస్ వేణుగోపాల్,పిల్లలమర్రి రవికుమార్, మిర్యాల వినోద్, చిలుకూరు నరేష్,గుండా హనుమంతరావు, నరసింహ,గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, W arangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, W arangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073